జార్ఖండ్‌లో నేడే తొలి విడత పోలింగ్

• 43 నియోజకవర్గాల్లో నేడు ఓటింగ్ • బరిలో 683 మంది అభ్యర్థులు

రాంచీ: ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ బుధవారం జరగనుండగా విస్తృత స్థాయిలో సన్నాహాలు చేశా రు. బుధవారం 43 నియోజక వర్గాల్లో పోలింగ్ జరగనున్నది. ఎన్నికల ప్రక్రియ సాఫీగా సాగేందుకు వేలాది మంది ఎన్నికల అధికారులు, భద్రత సిబ్బందిని మోహరించారు. పోలింగ్ బృందాలను నిర్దేశిత ప్రదేశాలకు పంపా రు. 225 సున్నిత పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఆ కేంద్రాలు ఐదు జిల్లాలు పశ్చిమ సింగ్‌భమ్, లాతెహార్, లోహరదాగా, గఢ్వా, గుమ్లా జిల్లాల్లో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 15344 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు, ఎన్నికల ప్రక్రియ సాఫీగా సాగేం దుకు 200 పైగా కంపెనీల భద్రత బలగాలను వ్యూహాత్మక ప్రదేశాల్లో నియో గించారు. ఈ దశలో పోలింగ్ జరగనున్న సీట్లలో 73 మంది మహిళలతో సహా 683 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. రెండవ దశ పోలింగ్ 38 నియోజకవర్గాల్లో ఈ నెల 20న జరగనున్నది. ఓట్లను 23న లెక్కిస్తారు. హేమంత్ సోరెన్ ఝార్ఖండ్‌కు ప్రస్తుత ముఖ్యమంత్రి. రాష్ట్ర శాసనసభ గడువు 2025 జనవరి 5న ముగియనున్నది.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎన్నికల సిబ్బంది

వయనాడ్‌లో ప్రియాంకకు అగ్ని పరీక్ష

• నేడు ఉప ఎన్నిక పోలింగ్

వయనాడ్ (కేరళ): బుధవారం జరగనున్న కేరళ లోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికతో అభ్యర్థిగా అరంగేట్రం చేస్తున్న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా అగ్ని పరీక్ష ఎదుర్కొం టున్నారు. పార్టీ కంచుకోటను నిలుపుకోవడమే కాకుండా గత రెండు ఎన్నికల్లో తన సోదరుడు రాహుల్ గాంధీ విజయం ఆధిక్యాన్ని అధిగమిం చవలసిన భారం కూడా ప్రియాంకపై ఉన్నది. సుమారు నెల పాటు ఉద్ధృతంగా సాగిన ప్రచార పర్వంలో ప్రియాంక తన అవకాశాల మెరుగు దల కోసం వయనాడ్ ఎంపిగా తన సోదరుని హయాంపైన, ఆయన పాప్యులారిటీపైన ఎక్కు వగా ఆధారపడ్డారు. వయనాడ్ ప్రజలపై రాహు ల్‌కు గల ప్రేమాభిమానాలు, సంక్లిష్ట సమయాల్లో ఆయనను వారు సమర్థించిన విధం గురించి ఆమె తరచు ప్రధానంగా ప్రస్తావిస్తూ వచ్చారు. లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ పలు సందర్భాల్లో నియోజకవర్గంలో బహి రంగ సభలు, రోడ్‌షోలలో ఆమెతో కలసి పాల్గొ న్నారు. తనకు అందజేసిన మద్దతును ఆమెకూ ఇవ్వాలని వయనాడ్ ప్రజలను ఆయన కోరారు. ఇది ఇలా ఉండగా, ప్రియాంక ప్రత్యర్థులు ఎల్‌డీ ఎఫ్‌కు చెందిన సత్యన్ మొకేరి, ఎన్‌డిఎ అభ్యర్థి నవ్య హరిదాస్ ఆమెకు ఎన్నికల అనుభవం లేక పోవడం వల్ల వోటర్లు ఆమెను ఎంచుకోకపోవ చ్చునని ఆశిస్తున్నారు.

మోడీ ప్రచారంతో బిజెపికి నష్టం!

• లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో ఫలితాలే నిదర్శనం

• ఎన్‌సిపి (ఎస్‌పి) చీఫ్ శరద్ పవార్ వ్యాఖ్య

జల్గావ్: ఎన్‌సిపి (ఎస్‌పి) అధినేత శరద్ పవార్ మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శ నాస్త్రాలు సంధించారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికల సమయంలో ప్రధాని మోడీ ర్యాలీల్లో ప్రసంగించిన చోట బిజెపి పది నుంచి పన్నెండు సీట్లు కోల్పోయిందని పవార్ ఆరోపించారు. ప్రధాని మోడీ మంగళవారం రాష్ట్రంలో ప్రచార పర్వం సాగించారు. ఆయన చంద్రపూర్ జిల్లా చిమూర్‌లోను, సోలాపూర్, పుణెలోను ఎన్నికల ర్యాలీల్లో ప్రసంగించారు. పవార్ జల్గావ్‌లో విలేక రులతో మాట్లాడుతూ, 'ఎన్నికల ర్యాలీల్లో ప్రసం గించడం ప్రధాని హక్కు. ఆ అంశంపై అంతగా దృష్టి పెట్టవలసిన అవసరం లేదు' అని అన్నారు. 'అయితే, ఒక విషయం దృష్టిలో పెట్టుకోండి, ప్రధాని లోక్‌సభ ఎన్నికల సమయంలో 16 ర్యాలీల్లో ప్రసంగించారు, ఆయన ర్యాలీల్లో ప్రసంగించిన స్థానాల్లో 10–12 సీట్లను బిజెపి కోల్పోయింది. అందువల్ల ఆయనను రానివ్వండి' అని పవార్ ప్రధాని ర్యాలీలపై ప్రశ్నకు సమా ధానం ఇచ్చారు.

విమానం ల్యాండ్ అవుతుండగా కాల్పులు

• హైతీలో ఘటన • గ్యాంగ్‌వార్‌తో అట్టుడుకుతున్న హైతీ

పోర్ట్ జె ప్రిన్స్ (హైతీ): విమానాశ్ర యంలో దిగుతున్న ఒక విమానంపై కొంత మంది దుండగులు కాల్పులు జరిపారు. విమానానికి బుల్లెట్లు తగ లడంతో పైలట్ అక్కడ ల్యాండ్ చేయకుండా పక్కనే ఉన్న మరొక దేశానికి మళ్లించాడు. భద్రంగా ల్యాండ్ అయిన తరువాత చూస్తే విమానం బయట పలు చోట్ల బుల్లెట్లు తగిలి దెబ్బ తినడం కనిపిం చింది. విమానంలోని సిబ్బంది ఒకరు స్వల్పంగా గాయపడ్డారు. కరీ బియన్ దేశంహైతీలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన అనం తరం హైతీ అంతర్జాతీయ విమానా శ్రయాన్ని సోమవారం మూసివే శారు. దీనితో కొన్ని విమానయాన సంస్థలు తమ సర్వీసులను తాత్కాలి కంగా నిలిపివేశాయి. దేశంలో మధ్యంతర ప్రధా ని అలిక్స్ దీది యర్ ఫిల్స్ ఎయిమి పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. దేశం లో ప్రశాం తత పునరుద్ధరణకు కృషి చేస్తానని ఆయన వాగ్దానం చేశారు. హైతీలో గ్యాంగ్‌వార్ ముదరడంతో దేశం అట్టుడుకుతోందని, ఈ క్రమంలోనే దుండగులు విమానంపైకి కాల్పులు జరిపారని అధికారులు తెలియజే శారు. స్పిరిట్ ఎయిర్‌వేస్‌కు చెందిన ఒక ఫ్లైట్ ఫ్లోరిడా నుంచి హైతీకి బయలుదేరింది. సోమవారం ఉదయం హైతీ రాజధాని పోర్ట్ జె ప్రిన్స్‌లో విమానాన్ని ల్యాండ్ చేసేం దుకు పైలట్ ప్రయత్నించాడు. దాదాపు వంద అడుగుల ఎత్తుకు చేరుకున్న తరువాత అకస్మాత్తుగా భూమి మీద నుంచి విమానంపైకి కాల్పులు జరిగాయి. బుల్లెట్లు తగిలి విమానం దెబ్బ తిన్నది. దీనితో విమానాన్ని మళ్లీ పైకి లేపిన పైలట్ హైతీకి పొరుగున ఉన్న డొమినికన్ రిపబ్లిక్‌కు మళ్లించాడు. అక్కడ భద్రంగా దించిన తరువాత చూస్తే విమానం బయట లోపల బుల్లెట్లు తగిలిని గుర్తులు కనిపించాయి. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్య మంలో వైరల్‌గా మారాయి.

చైనా వీసా కేసులో జగదీష్ టైట్లర్‌ను నిర్దోషిగా ప్రకటించిన కోర్టు

న్యూఢిల్లీ: చైనా వీసా కేసులో కాంగ్రెస్ నేత జగదీష్ టైట్లర్, ఆయు ధాల వ్యాపారి అభిషేక్ వర్మలకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో వీరిద్దర్నీ ఢిల్లీ లోని రౌస్ అవెన్యూ కోర్టు నిర్దోషులుగా ప్రక టించింది. కాంగ్రెస్ నేత లెటర్‌హెడ్‌తో నకిలీ లేఖను సృష్టించినట్టు నమోదైన కేసులో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఓ చైనా టెలికాం కంపెనీ అధికారులకు వీసా నిబంధనల్లో సడలింపు ఇవ్వా లని అభ్యర్థిస్తూ అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కాంగ్రెస్ నేత లేఖ రాసినట్టు ఆరోపణలు వచ్చాయి. అయితే ఫోర్జరీ లెటర్‌హెడ్ ఉపయోగించారని పేర్కొంటూ నాటి హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మాకెన్ పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు. దీనిపై జగదీష్ టైట్లర్, అభిషేక్ వర్మలపై ఐసీసీతోపాటు అవినీతి నిరోధక సెక్షన్ల కింద అభి యోగాలు నమోదయ్యాయి.



ఢిల్లీలో మంగళవారం వివిధ రాష్ట్రాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్రమంత్రి ఖట్టర్‌తో కరచలనం చేస్తున్న దృశ్యం

షారుఖ్ ఖాన్‌ను చంపుతామని బెదిరింపు

• రాయిపూర్ న్యాయవాది అరెస్టు

రాయిపూర్: బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్‌ను చంపు తామని క్రితం వారం బెదరించిన సందర్భంగా ముంబయి పోలీసులు ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయిపూర్ నుంచి ఒక న్యాయవాదిని అరెస్టు చేసినట్లు అధికారి ఒకరు వెల్లడించారు. ఈ కేసులో దర్యాప్తు నిమిత్తం ముంబయి పోలీసులు ఈ నెల 7న రాయిపూర్‌ను సంద ర్శించి, ప్రశ్నించేందుకు వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఫైజాన్ ఖాన్‌ను పిలిపించారు. షారుఖ్ ఖాన్‌కు బెదరింపు కాల్‌పై దర్యాప్తులో భాగంగా రాయిపూర్‌లోని పాండ్రి పోలీస్ స్టేషన్ ప్రాంతం నుంచి ఫైజాన్ ఖాన్‌ను అరెస్టు చేశామని రాయిపూర్ పోలీసులకు ముంబయి పోలీ సులు మంగళవారం ఉదయం తెలియజేసినట్లు రాయి పూర్ ఎస్ఎస్పి సంతోష్ సింగ్ 'పిటిఐ'తో చెప్పారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఫైజాన్ పేరిట నమో దైన ఫోన్ నంబర్ నుంచి నటుడు షారుఖ్‌కు బెదరింపు కాల్ వెళ్లిందని ఆయన తెలిపారు. ముంబయి పోలీసులు ప్రశ్నించినప్పుడు తన ఫోన్ పోయిందని, ఈ నెల 2న రాయిపూర్‌లోని ఖమర్దిహ్ పోలీస్ స్టేషన్‌లో ఒక ఫిర్యాదు దాఖలు చేశానని న్యాయవాది చెప్పినట్లు ఆయన తెలి పారు. ట్రాన్సిట్ రిమాండ్ కోరుతూ ఫైజాన్‌ను రాయి పూర్ కోర్టులో ముంబయి పోలీసులు హాజరు పరచగల రని సింగ్ చెప్పారు.

IDBI BANK
CIN: L65190MH2004GOI148838

ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, డోర్ నం. 5-9-89/1 మరియు 2, చాపెల్ రోడ్, హైదరాబాద్-500001, తెలంగాణ. టెలిఫోన్: 040-67694111/67694219/67694251, www.idbibank.in, ఇ-మెయిల్: dv.krishna@idbi.co.in

ఇ-వేలం ద్వారా స్థిరాస్తుల అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టం")లోని నిబంధనల క్రింద ఇ-వేలం ద్వారా IDBI బ్యాంక్ లిమిటెడ్ వారి అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ స్థిరాస్తిని కొనుగోలు చేయుటకు పేరొందిన మరియు నమ్మకమైన పార్టీల నుండి IDBI బ్యాంక్ లిమిటెడ్ (IDBI) తరపున అధీకృత అధికారి (AO) అయిన దిగువ సంతకందారు బిడ్లు/ఆఫర్లను కోరుతున్నారు.

రుణగ్రహీత/తనఖాదారు పేరు, బకాయిలు మరియు స్థిరాస్తుల వివరణ	రిజర్వు ధర	బయానా
రుణగ్రహీత/తనఖాదారు పేరు: శ్రీ సావంత్ నామ్‌దేవ్ పాండురంగ్ (రుణగ్రహీత మరియు తనఖాదారు), రావలసిన బకాయిలు: తేదీ: 25.09.2024 నాటికి రూ. 33,92,837.81/- ఆస్తి వివరణ: రంగారెడ్డి జిల్లా (ప్రస్తుతం మేడ్చల్-మల్కాజ్‌గిరి), ఉపజిల్లా కామీర్‌పేట్, కామీర్‌పేట్ మం॥, లాల్‌గడి మలకపేట్ గ్రా॥ & గ్రా॥ పంచాయతీ పద్ద నత్తేల నలు. 603 మరియు 605లలో 120 చ॥గజాలు (సేల్ డీడ్ ప్రకారం) తత్మమానమైన 100.32 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఫ్లాట్ నం. 19 భాగము (ఇప్పుడు నిర్మాణం పూర్తి అయినది) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం. 18, దక్షిణం: ఫ్లాట్ నం. 19 భాగము, తూర్పు: సర్వే నం. 606లోని భూమి, పడమర: 15' వెడల్పు రోడ్డు. Latitude and longitude: 17.627295, 78.591362	రూ. 30,22,000/-	రూ. 3,02,200/-

బయానాను ఖాతా నం. 172234915010026, IFSC కోడ్: IBKL0001722, బ్రాంచ్ పేరు: ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్, కామీర్‌పేట్ బ్రాంచ్, తెలంగాణ వారికి ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ పేరున కేవలం RTGS ద్వారా మాత్రమే జమచేయవలెను.

IDBI బ్యాంక్ లిమిటెడ్‌కు రావలసిన బకాయిలను రుణగ్రహీతలు/తనఖాదారులు బకాయి మొత్తములను వ్యయములు, చార్జీలు మరియు తదుపరి వడ్డీతో సంబంధిత తేదీ నుండి పైన తెలిపిన బకాయి మొత్తములపై ఒప్పంద రేటు ప్రకారం చక్ర వడ్డీతో చెల్లించవలెను.

బిడ్/టెండర్ డాక్యుమెంట్ అమ్మకం తేదీ	తనిఖీ తేదీ	బిడ్ దాఖలుకు ఆఖరి తేదీ	బిడ్ల తెరుచుట	ఇ-వేలం తేదీ మరియు సమయం
నవంబర్ 15, 2024 నుండి	నవంబర్ 15, 2024 నుండి నవంబర్ 26, 2024 వరకు ఏదేని పని దినమున ఉ. 10.00 గం.ల నుండి సా. 4.00 గం.ల మధ్య	నవంబర్ 27, 2024	నవంబర్ 28, 2024	నవంబర్ 29, 2024న ఉ.11.00 గం.ల నుండి

- ఆసక్తి గల బిడ్డర్లు చెల్లింపు ధృవీకరణలతో పాటు పైన తెలిపిన దిరునామాలో అధీకృత అధికారికి వ్యక్తిగతముగా కెవైసి పత్రములు (పోలో గుర్తింపు మరియు నివాస గుర్తింపు) అనగా పాన్ కార్డ్ (తప్పనిసరి), ఆధార్ కార్డ్, పాస్‌పోర్ట్, ఓటర్‌ఐడి కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ మొ॥గు॥ వాటితో పాటు దాఖలు చేయవలెను. ఆన్‌లైన్ బిడ్లు అనుమతించరు మరియు తిరస్కరించబడును. బిడ్డర్లు అవసరమైన పత్రములతోపాటు బిడ్లును మరియు పూర్తి చేసిన ఫార్మాట్‌లను వ్యక్తిగతముగా పైన తెలిపిన చిరునామా వద్ద అధీకృత అధికారిని సందర్శించి దాఖలు చేయవలెను.
- ఆసక్తి గల బిడ్డర్లకు ధరావత్తుపై ఎటువంటి వడ్డీ చెల్లించరు. బిడ్ల దాఖలు చేసిన తరువాత బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనలేక పోయినచో అట్టి ధరావత్తు రద్దు అగును. బిడ్ల తెరచు తేదీ నుండి 3 నెలల వరకు అత్యధిక బిడ్డర్ ధరావత్తును అధీకృత అధికారి నిలిపివేయబడును.
- ధరావత్తు మరియు ఇతర నిర్దేశిత పత్రములు స్వీకరించిన తరువాత అన్ని విషయములలో సరిగ్గా ఉన్నచో అట్టి ఆసక్తి గల బిడ్డర్లకు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ **Antares Systems Limited** ద్వారా ఇ-వేలములో పాల్గొనుటకు తప్పనిసరి అయిన "యూజర్ ఐడి & పాస్‌వర్డ్"ను వారి వ్యాలిడ్ ఇ-మెయిల్ చిరునామాలకు ఇ-మెయిల్ ద్వారా కేటాయించబడును.
- విజేత బిడ్డరు అమ్మకము ధరలో 25%ను (అంతకుముందు డిపాజిట్ చేసిన ధరావత్తు మినహాయించి) అమ్మకము ధరారైన వెంటనే అదే రోజున డిపాజిట్ చేయవలెను. అమ్మకము ధరలో బ్యాలెన్స్ మొత్తమును అమ్మకము ధరారైన తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించవలెను లేదా అధీకృత అధికారి ద్వారా చేసుకున్న ఒప్పందముపై సమయమును పొడిగించుకొనవచ్చును. ఒక వేళ నిర్దేశ సమయములోగా విజేత బిడ్డరు బ్యాలెన్స్ మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనచో ధరావత్తుతో సహా అంతకుముందు చెల్లించిన మొత్తములన్నియు రద్దు అగును.

బిడ్ డాక్యుమెంట్‌లో తెలిపిన షరతులు & నిబంధనల సారాంశం:

A) ప్రతిపాదించబడిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉందో", "పిది ఎలా ఉందో", "ఏదైతే ఎలా ఉందో అది అలానే" మరియు "రికోర్స్ పద్ధతి కాకుండా" విక్రయించబడును.
B) స్థిరాస్తిని రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడదు.
C) స్థిరాస్తి IDBI బ్యాంక్ యొక్క చార్జీలు మరియు తాకట్టు రుణభారాలు లేకుండా మాత్రమే విక్రయించబడును.
D) గెలుపొందిన బిడ్డరు పేరున ఆస్తిని బదిలీకి వర్తించు బకాయిలతో కలుపుకొని చెల్లించని బకాయిలు ఏవైనా ఉంటే వాటితో ఈ తేదీ నాటికి ఏవైనా రుణబకాయిలు (చట్టబద్ధ లేదా ఇతరత్ర) కొరకు అధీకృత అధికారి బార్ధత మహించరు మరియు సదరు హక్కు బకాయిలు ఏవైనా ఉంటే గెలుపొందిన కొనుగోలుదారే భరించవలెను. నాటిపై సమాచారం ఏర్పాటు చేయుటకు IDBI వారికి ఎటువంటి హక్కు లేదు. స్థిరాస్తి బదిలీ కొరకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్, ఖర్చులు, పన్ను బకాయిలు వగైరా వంటివి ఏవైనా ఉంటే వాటితో కలుపుకొని అన్ని అవసరమైన ఖర్చులను గెలుపొందిన బిడ్డరే భరించవలసినదిగా కోరబడుతున్నారు.
E) బిడ్ డాక్యుమెంట్‌లో తెలిపిన స్థిరాస్తి IDBI పేరున రుణగ్రహీతచే కల్పించబడిన చార్జీలు/తనఖాలపై ఆధారపడి ఉండును మరియు వాటి వివరాలు బిడ్ డాక్యుమెంట్‌లో ఇవ్వబడినవి. స్థిరాస్తి యొక్క వివరాలను ధృవీకరించుకోవలసినదిగా మరియు అభ్యర్థనపై అధీకృత అధికారి వద్ద లభించు తనఖాపెట్టిన ఆస్తులకు సంబంధించి రికార్డులను తనిఖీ చేసుకోవలసిందిగా ఆసక్తి గల పార్టీలు కోరబడుతున్నారు.
F) ఇ-వేలం సపోర్ట్ కొరకు M/s Antares Systems Limited, హంగనను, నెం. 137/3, బెంగళూరు మైసూర్ రోడ్డు, మెట్రో పిల్లర్, పి-696 ఎదురుగా కెంగేరి, బెంగళూరు-560060 వారిని లేదా వారి ప్రతినిధి కుమారి బి.ఎం.సుస్మిత, మొబైల్ నెం. 8951944383, ఇ-మెయిల్: sushmitha.b@antaressystems.com/శ్రీమతి మరీన జోసఫిన్ జాకబ్, మొబైల్: 9686196751, ఇ-మెయిల్: marina.j@antaressystems.com, ల్యాండ్‌లైన్: 080-45982100 మరియు వెబ్‌సైట్: www.bankeauctionwizard.com వారిని సంప్రదించవచ్చును.
G) ఆసక్తి గల బిడ్డర్లు/పార్టీలు అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనలు, బిడ్ ఫారాలు వగైరా కలిగిన బిడ్ డాక్యుమెంట్‌ను పొందుటకు 15 నుండి 27 నవంబర్, 2024 వరకు ఏదైనా పని దినమున IDBI బ్యాంక్ లిమిటెడ్, రిటైల్ రికవరీ 3వ అంతస్తు, జోనల్ ఆఫీస్, చాపెల్ రోడ్, హైదరాబాద్ వారి అధీకృత అధికారిని స్వయంగా పై చిరునామా వద్ద లేదా +91-40-67694111, ఇ-మెయిల్: dv.krishna@idbi.co.in, & సునీత కె (sunitha.k@idbi.co.in), Tel: 040-67694251 పై సంప్రదించవచ్చును.
H) ఏదైన అనుమతి వైగరా పొందడం కొరకు స్థిరాస్తిలో ఏదైనా తప్పిదాలు/లోపాలు/వ్యత్యాసం/కొరత వగైరా కొరకు లేదా చట్టంచే స్థాపించబడిన ఏదైనా అథారిటీ యొక్క బకాయి కొరకు IDBI బ్యాంక్ మరియు అధీకృత అధికారి బార్ధత వహించరు. ఈ అమ్మకం ప్రకటనలో ఏదైనా తప్పిదము, సరికానిది లేదా లోపాలు కొరకు IDBI బ్యాంక్ మరియు అధీకృత అధికారి బార్ధత వహించరు.
I) ఎటువంటి కారణం(లు) తెలియజేయకుండా ఏదైనా లేదా అన్ని బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఒకవేళ అన్ని బిడ్లు తిరస్కరించినట్లయితే చట్టంలో తెలిపిన విధంగా విధానాలలో ఏదైన ద్వారా ఆస్తులను విక్రయించు హక్కు అధీకృత అధికారికి కలదు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ది రూల్స్) ప్రకారం చట్టబద్ధ నోటీసులు

1) రుణగ్రహీతలు అయిన శ్రీ సావంత్ నామ్‌దేవ్ పాండురంగ్ మరియు శ్రీమతి సునీత నామ్‌దేవ్ సావంత్ (సహ-రుణగ్రహీత) వారికి తెలియజేయడమేమనగా సదరు రూల్స్‌లోని రూల్ 9(1) క్రింద బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా ఈ నోటీసు తేది నుండి (రూల్ 9(1) ప్రకారం నోటీసు వ్యవధి) 15 రోజుల తరువాత పైన తెలిపిన స్థిరాస్తి విక్రయించబడును.
2) అయినప్పటికీ రుణగ్రహీతలు పైన తెలిపిన పూర్తి బకాయి మొత్తం + ఛార్జీలు, ఖర్చులు మరియు పైన తెలిపిన సంబంధిత తేది నుండి ప్రభావితమగు దానిపై తదుపరి వడ్డీతో చెల్లించినట్లో స్వాధీనం చేసుకున్న స్థిరాస్తిని తిరిగి పొందగలరు. ఒకవేళ రుణగ్రహీతలు ఈ నోటీసు తేది నుండి రూల్ 9(1) ప్రకారం వర్తించు సంబంధిత నోటీస్ కాలవ్యవధిలోగా డిమాండ్ చేసిన విధంగా బకాయి మొత్తాన్ని మరియు ఖర్చులు, చార్జీలు మరియు 25 సెప్టెంబర్, 2024 నుండి ప్రభావితమగు దానిపై తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, సంబంధిత రుణగ్రహీతల యొక్క స్థిరాస్తిని పైన తెలిపిన విధముగా బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా విక్రయించుటకు అధీకృత అధికారికి పూర్తి స్వేచ్ఛ కలదు.

తేది: 13.11.2024, ప్రదేశము: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

భగీరథ కెమికల్స్ & ఇండస్ట్రీస్ లిమిటెడ్
CIN : L24219TG1993PLC015963
రిజిస్టర్డ్ ఆఫీస్: 8-2-269/ఎస్/3/ఎ, ప్లాట్ నం. 3, సాగర్ సొసైటీ, రోడ్ నం. 2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. టెలి : + 91-40-42221212, ఫ్యాక్స్: + 91-40-23540444, వెబ్‌సైట్: www.bhagirad.com, ఇ-మెయిల్: info@bhagirad.com

30 సెప్టెంబర్, 2024 నాటి త్రైమాసిక మరియు ఆరు నెలల ముగింపు కొరకు ఆడిటకాని స్వతంత్ర & ఏకీకృత ఆర్థిక ఫలితాల సమానా (మొత్తం రూ. లక్షలలో)

క్ర. సం.	వివరములు	స్వతంత్ర						ఏకీకృత					
		త్రైమాసికపు ముగింపు			ఆరు నెలల ముగింపు		సంవత్సరపు ముగింపు	త్రైమాసికపు ముగింపు			ఆరు నెలల ముగింపు		సంవత్సరపు ముగింపు
		30.09.2024 (ఆడిట్‌కానివి)	30.06.2024 (ఆడిట్‌కానివి)	30.09.2023 (ఆడిట్‌కానివి)	30.09.2024 (ఆడిట్‌కానివి)	30.09.2023 (ఆడిట్‌కానివి)	31.03.2024 (ఆడిట్ అయినవి)	30.09.2024 (ఆడిట్‌కానివి)	30.06.2024 (ఆడిట్‌కానివి)	30.09.2023 (ఆడిట్‌కానివి)	30.09.2024 (ఆడిట్‌కానివి)	30.09.2023 (ఆడిట్‌కానివి)	31.03.2024 (ఆడిట్ అయినవి)
1	అపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము (నికరము)	10,545.90	11,441.34	12,248.78	21,987.24	22,292.51	41,153.04	10,697.54	11,365.80	12,214.47	22,063.34	22,247.44	41,032.64
2	(ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) (పన్ను మినహాయించిన మరియు/లేదా అసాధారణ బటముల పూర్వము)	1,042.42	1,131.99	907.96	2,174.41	1,238.11	2,904.91	777.82	967.16	850.78	1,744.98	1,157.47	2,692.22
3	(ప్రస్తుత కాలమునకు నికర లాభము/ (నష్టం) పన్నుకు ముందు (మినహాయించిన/ లేదా అసాధారణ బటముల తరువాత)	1,042.42	1,131.99	907.96	2,174.41	1,238.11	2,904.91	777.82	967.16	850.78	1,744.98	1,157.47	2,692.22
4	(ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్ను తరువాత (మినహాయించిన/లేదా అసాధారణ బటముల తరువాత)	786.70	723.15	629.48	1,509.85	849.46	2,030.24	544.09	570.65	572.29	1,114.74	768.82	1,822.14
5	(ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు (లాభము/ (నష్టం) కలిగియున్నది) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తరువాత)	736.19	758.35	629.76	1,494.54	870.35	2,054.79	493.58	605.85	572.58	1,099.43	789.71	1,846.70
6	ఈక్విటీ షేర్ క్యాపిటల్	1,244.35	1,244.35	1,040.55	1,244.35	1,040.55	1,040.55	1,244.35	1,244.35	1,040.55	1,244.35	1,040.55	1,040.55
7	ఇతర ఈక్విటీ (రీవాల్యుయేషన్ రిజర్వు మినహా) గత సంవత్సరపు ఆడిట్ చేసిన బ్యాలెన్స్ షీటులో తెలిపిన విధంగా	-	-	-	-	-	40,694.73	-	-	-	-	-	40,330.78
8	ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 1/- చొప్పున) (వార్షికం కానివి)												
	బేసిక్ రూ.	0.63	0.63	0.60	1.27	0.82	1.95	0.43	0.50	0.55	0.94	0.74	1.75
	డైల్యూటెడ్ రూ.	0.61	0.62	0.60	1.23	0.82	1.79	0.42	0.49	0.55	0.91	0.74	1.61

గమనికలు:
1) 30 సెప్టెంబర్, 2024 నాటి త్రైమాసికపు మరియు ఆరు నెలల ముగింపు కొరకు స్వతంత్ర & ఏకీకృత ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా పైన తెలిపిన విధంగా ఉన్నది. దీనిని ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి తేది: 12.11.2024న జరిగిన సంబంధిత సమావేశములలో బోర్డు డైరెక్టర్ల ద్వారా రికార్డులోకి తీసుకోవడమైనది. పైన తెలిపిన ఫలితములపై కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు పరిమిత సమీక్ష నిర్వహించినారు.
2) సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు మరియు ఆరు నెలల ముగింపు కొరకు స్వతంత్ర & ఏకీకృత ఆడిటకాని ఆర్థిక ఫలితాల పైన తెలిపిన పూర్తి నమూనాను స్టాక్ ఎక్స్చేంజ్‌లలో దాఖలు చేయడమైనది. ఆడిటకాని ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్లు (www.bseindia.com) (https://www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.bhagirad.com) వద్ద కూడా లభించును.

బోర్డు ఉత్తర్వు ద్వారా
భగీరథ కెమికల్స్ & ఇండస్ట్రీస్ లిమిటెడ్ తరపున
సం/-
ఎస్. చంద్రశేఖర్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12.11.2024

LIKHITHA Fueling The Future
లిఖిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 8-3-323, 9వ అంతస్తు, వాసవీస్ MPM గ్రాండ్, అమీర్‌పేట్ క్రాస్ రోడ్స్, యెల్లారెడ్డిగూడ,